జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం | 23 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6



## నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా


– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, నవంబర్ 22, ప్రజా జ్యోతి :**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేసీఆర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరమ్మత్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని అన్ని ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి ఏర్పాటుతో పాటు భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడతామని అన్నారు. ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న క్యాంప్ కార్యాలయానికి వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు ములుగు పూర్ణచందర్, సత్యనారాయణ ఉన్నారు.

- కౌలు రైతులకు రైతు భరోసా అందేనా..?
- వ్యవసాయ కూలీలకు 12వేల ఉసేలేదు..
- రైతు భరోసా వర్షాకాలం సీజన్ కి మంగళం పాడినట్లేనా..?
- అరకొర రుణమాఫీ.. అందని సన్న వడ్ల బోనస్
- రైతు భరోసా ఎప్పుడిస్తారో చెప్పని సర్కారు..
- సర్కారు మాటలు.. పనులకు పొంతన లేదు..



### భరోసా లేని ఎవుసం...

# అప్పుల పాలవుతున్న రైతన్న

రైతులందరికి కావాల్సిన రుణమాఫీ కొందరికే అయింది.ఆధార్ కార్డ్ ప్రామాణికంగా తీసుకోవడంతో బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ కార్డు రైతు పేరు లో అక్షర దోషాలతో వేలమంది రైతులకు రుణమాఫీ ఆగిపోయింది.. తెలంగాణలో చాలామంది రైతులు దిక్కుతొచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓవైపు ప్రభుత్వం రుణమాఫీ చేశామని.. చేస్తామని చెబుతోంది. మరోవైపు రుణ మాఫీ కాలేదు.. వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు హుకుం జారీ చేస్తున్నాయి.అంతే కాక ఇప్పటికే రైతుల ఖాతాలో పడాల్సిన వర్షాకాలం రైతు భరోసా ఇప్పటికి పడలేదు ఉసే లేదు.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తామని ఇప్పటివరకు దాని గురించి ప్రస్తావించిన రోజే లేదని కౌలు రైతులు మండిపడుతున్నారు..

◆ జమ్మికుంట, ప్రజాజ్యోతి

## సింగరేణి లో బదిలీ ఉత్తర్వులు బేఖాతరు

కుర్చీ పట్టుకుని వేలాడుతున్న ఇద్దరి అధికారులు....

అర్జీ –1 సివిల్ డిపార్ట్మెంట్లో వివాదాస్పదం....



**గోదావరిఖని, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)**

సింగరేణి ఆర్ జీవన్ లో సివిల్ డిపార్ట్మెంట్ లో బదిలీలు వర్తించవా? అంటే అవుననే చెప్పాలి.చాలా ఏళ్లుగా అదే డిపార్ట్మెంట్లో పాతుకుపోయిన ఇద్దరు అధికారుల తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.సివిల్ కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్ల రుచి మరిగిన సదరు అధికారులను ఇటీవల బదిలీ చేస్తూ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.అయినప్పటికీ ఇద్దరు అధికారులు కుర్చీని పట్టుకొని వేలాడుతున్నారు సదరు అధికారులు. ఆ కుర్చీని వదలకపోవడం సివిల్ కాంట్రాక్టర్ల మధ్య చర్చ నీయాంశంగా మారింది.సింగరేణి వ్యాప్తంగా ఆయా సివిల్ డిపార్ట్మెంట్లలో లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న 13 మంది సీనియర్ సూపర్వైజర్ లను కార్పొరేట్ జియం ( పర్సనల్) ఈనెల 8వ తేదీన బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వీరంతా 20వ తేదీలోపు రిలీవ్ ఆర్డర్ తీసుకోవాలని ఆదేశించారు.ఇతర ఏరియాల అధికారుల బదిలీలు జరిగినప్పటికీ అర్జీ –1 సివిల్ డిపార్ట్మెంట్ లో మాత్రం ఆ బదిలీలను అమలు చేయలేదని సమాచారం.చాలాకాలంగా ఇక్కడే పని చేస్తూ కాంట్రాక్టర్లతో బేర సారాలు నడుపుతున్న సదరాధికారులు ఇక్కడి నుంచి వెళ్లేందుకు ఇష్టపడటం లేదని,కార్పొరేట్ ఉత్తర్వులను సైతం బేఖాతలు చేస్తూ తమ బదిలీలను మాత్రం నిలుపుదల చేయించుకునేందుకు ఇక్కడే ఉండి మంతనాలు సాగిస్తున్నట్లు సివిల్ డిపార్ట్మెంట్లో చర్చ జరుగుతుంది.ఆ ఇద్దరు అధికారుల్లో ఒకరు గతంలో వివాదాస్పద సంఘటనల్లో పట్టుబడిన వ్యవహారంపై చర్చించుకుంటున్నారు.సివిల్ కాంట్రాక్టర్ల నుంచి వచ్చే కమిషన్లకు అలవాటు పడిన సదరు అధికారి ని బదిలీ చేసినప్పటికీ కార్యాలయం వీడకుండా ఉండటంపై పలువురు సివిల్ కాంట్రాక్టర్లు కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సందర్శన

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**చిగురుమామిడి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను

మిగతా 2 లో...

## నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదక లక్ష్యాలను సాధించాలి



### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం

**గోదావరిఖని, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)**

ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాలను సాధించాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం ఆదేశించారు.శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.డైరెక్టర్ (పిపి అండ్ పా)జి.వెంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్ (ఈఅండ్ఎం) అండ్ అఫరేషన్ డి.సత్యనారాయణ రావు అన్ని ఏరియాల జియంలు,రక్షణ జియం లు సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.బొగ్గు నాణ్యత,ఉత్పత్తి ఉత్పాదకత రవాణా పై సమీక్షించారు.సింగరేణి లోని అన్ని రీజియన్స్ క్వాలిటి జియంలు,అన్ని ఏరియాల జియంలు బొగ్గు ఉత్పతి ఉత్పాదకతా లక్ష్యాలను సాదించాలని,బొగ్గు నాణ్యత విషయంలో రాజీపడకుండా ఉత్పత్తి చేసి కొనుగోలుదారులకు రవాణా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ1 క్వాలిటి జియం రవి కుమార్,రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎం బైద్య,యస్ఓటు జియం గోపాల్ సింగ్,జిడీకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్,క్వాలిటి డిజియం సాయిప్రసాద్,సియస్పి యస్ ఇదాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భరోసా లేని ఎవుసం.. అప్పుల పాలవుతున్న రైతన్న..

**జమ్మికుంట, నవంబర్22, ప్రజాజ్యోతి**

వరి కోతలు పూర్తి కానున్నాయి. పత్తి పంటలు కూడా తీసేసి యాసంగి సీజన్ కోసం మొక్క జొన్న వేయుటకు రైతులు సిద్ధం అవుతున్నారు.. వరి పొలాలు కోసి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అమ్ము కొను పోతే క్వింటాల వడ్ల కి 6కిలోల కోతలు విధిస్తూ మిల్లు దగ్గరకి వెళ్ళగానే అక్కడ కోతలు పెట్టడంతో వెరసి రాష్ట్రంలో రైతులు ఆగమై పోతున్నారు... సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మాత్రం.. రాజకీయాలే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలి నుంచి కూడా రైతులకు చెప్తున్న మాటలకు, చేస్తున్న పనులకు ఏ మాత్రం పొంతన ఉండటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఏ పథకాన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

**రైతు భరోసా నిధులు విడుదల రేపు...మాపు..**

పంట సాగుకు పెట్టుబడి సాయంగా అందించాల్సిన రైతు భరోసా రైతు బంధు పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదలపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వకుండా రేపు మాకు నిధులు విడుదల చేస్తామని చెప్తున్నారు. వానకాలం సాగు దాదాపు పూర్తయింది. అయినా ప్రభుత్వం నుంచి రైతులకు నయాపైసా పెట్టుబడి సాయం అందలేదు. గత ఏడాది బీఆర్ఎస్ సర్కారు జూన్ 26న రైతుబంధు పంపిణీని ప్రారంభించి ఆగస్టు 23 వరకు రైతులందరి ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమచేసింది. దాంతో రైతులకు పెట్టుబడి సాయానికి ఇబ్బంది రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా పేరుతో గత ప్రభుత్వం కంటే 5000 ఎక్కువ ఇస్తామని, కొత్తగా కౌలు రైతులకు ఇస్తామని హామీ ఇచ్చిన దానిపై స్పష్టత కరువైంది.ఈ వానాకాలం సీజన్ కు మంగళం పాడుతారా? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి...ఈ డిసెంబర్ నెలాఖరులోగా రైతు భరోసా వేస్తాం అంటున్నప్పటికి రెండు సీజన్లకి కలిపి 15 వేల రూపాయలు వేస్తారా లేదా యాసంగి సీజన్ కు సంబంధించిన అమౌంట్ వేస్తారా అనే సందేహం రైతులలో మెదులుతుంది.... ప్రతిపక్షాలు ఆరోపించిన విధంగా రైతుభరోసా పైసలను రుణమాఫీ కింద ఇచ్చేసి చేతులు దులుపుకొనే ఆలోచనలో ఉన్నదా? అన్న అనుమానాలు కూడా తలెత్తతున్నాయి. ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం అందకపోవటంతో రైతులు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు...

**రైతు వేదికలలో వేసిన కమిటీల నిర్ణయాలు ఏమైంది?**

అనర్హులకు పెట్టుబడి సాయం అందుతున్నదనే సాకుతో రైతుబంధు పథకంలో కోతలు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. వివిధ నిబంధనల పేరుతో రైతుల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు చేపట్టింది. రైతుల సంఖ్యలో కోతలు పెట్టేందుకు నలుగురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 15 రోజుల్లో నివేదిక ఇస్తుందని, ఈ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చించి కొత్త విధివిధానాలు రూపొందించి రైతుభరోసా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు..కానీ కమిటీ ఏర్పాటై 2 నెలలు దాటినా..ఇప్పటికీ కమిటీ నివేదిక లేదు... అంతేకాక గ్రామ గ్రామాన రైతు వేదికలలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుబంధుకి ఎన్ని ఎకరాలకు రైతు భరోసా నిధులు ఇవ్వాలనే అంశంపై నిర్ణయాలు తీసుకొని రెండు నెలలు గడుస్తున్న ఇప్పటికి రైతు భరోసా పై స్పష్ట లేదు.. కేవలం 7500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లయితే వర్షాకాలానికి సంబంధించిన రైతు భరోసా కి మంగళం పాడినట్లేనని ప్రతిపక్షం, రైతులు చర్చిస్తున్నారు..

**వ్యవసాయ కూలీలకు 12వేల ఊసేలేదు..**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ లలో రైతు భరోసా లో భాగంగా వ్యవసాయ కూలీలకు 12వేల రూపాయలు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ అంశం పై ప్రస్తావించక పోవడం పట్ల వ్యవసాయ కూలీలు బెంబేలెత్తుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు వస్తాయని సంబరాలు చేసుకున్న కూలీలకు నిరాశే మిగిలింది.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కానున్న నేపథ్యంలో ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున అందించాలని కూలి పై ఆధారపడి జీవనం సాగించే కొంతమంది కూలీలు ముక్త కంఠంతో కోరుకుంటున్నారు..

**కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు అందించాలి**

**– అనగోని రమేష్ – కౌలు రైతు**



గత రెండు సంవత్సరాలుగా 3ఎకరాల భూమి కౌలు కు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కౌలు రైతులకు అందిస్తానన్న రైతు భరోసా డబ్బులు అందించాలని ప్రభుత్వం అందించే డబ్బుల ద్వారా మాకు పెట్టుబడి సహాయం అవుతుందని అటు కౌలుకు డబ్బులు చెల్లించలేక పెట్టుబడికి డబ్బులు పెట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని ఈ యాసంగి సీజన్ లోనైనా కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు అందించి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు..

**సొసైటీ లో 40వేలు లోన్ ఉంది రుణమాఫీ కాలేదు**

**గుండారపు బాపురావు – రైతు**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు సొసైటీ రెండు ఏండ్ల కింద 40వేల లోన్ తీసుకున్నాము..ఇప్పటి వరకు రుణ మాఫీ కాలేదు..చాలా సార్లు సొసైటీ లో కలిసిన వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసిన ఇంకా కాలేదు..రుణమాఫీ ఎందుకు కాలేదో అధికారులు సరైన కారణం చెప్పడం లేదు..నాతో పాటు సొసైటీ లో ఇంకా చాలా మంది రైతులకు కాలేదు..అధికారులు తొందరగా రుణమాఫీ అయ్యేలా చూడగలరు..

## కోరుట్లలో రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

**కోరుట్ల , నవంబర్ 22 ప్రజాజ్యోతి**

పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం, పద్మశాలి యువత ఆధ్వర్యంలో గాంధీ రోడ్, పద్మశాలి కులోన్నతి సంఘ భవనంలో రేపు ఆదివారం రోజున ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్ల పట్టణంలో అనుభవజ్ఞులైన మమత మల్టీస్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ల బృందంచే ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. డా.నడికట్ల సంతోష్ కుమార్ జనరల్, శ్వాస సంబంధ, ఎమర్జెన్సీ, ఇంటెన్సివ్ కేర్, ఐసియు నిపుణులు, డా.నడికట్ల మధుశ్రీ సంతోష్ ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు, సంతాన సాఫల్యతా చికిత్స నిపుణులు, డా.మిట్టపెల్లి రాజేష్ పిల్లల వైద్య నిపుణులు పాల్గొని బి.పి, షుగర్ పరీక్షలు, ఉచిత మందులు, ఉచిత రక్త పరీక్షలు, సుమారు 1,000/–రూపాయల ఊపిరితిత్తుల పనితీరు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎంఐఎం కార్యవర్గ సభ్యులకు సన్మానం

**కోరుట్ల , నవంబర్ 22 ప్రజాజ్యోతి**



ఏఐఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ముహ్మద్ రఫీ ఆధ్వర్యంలో టౌన్ సెక్రటరీ అబ్దుల్ వాజిద్ శుక్రవారం కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రఫీ మాట్లడుతూ కోరుట్ల పట్టణంలో ఏఐఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్దుల్




వాజిద్, జాయింట్ సెక్రటరీ ఎం.ఏ.కలీమ్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం, సీనియర్ లీడర్ హఫీజ్, యూనుస్, చాంద్, ఎం.డి.నిజాం ఉద్దీన్, యూత్ సెక్రటరీ సల్మాన్, ఎండీ హాజీ, ఎండీ ముజాహిద్, షేక్ మోసిన్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు సిరిసేడు విద్యార్థి ఎంపిక

**అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు**



**ఇల్లందకుంట, నవంబర్22, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మహబూబాబాద్ జిల్లా కల్వచర్లలో జరిగే 68వ నెట్ బాల్ పోటీలకు ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి చదువుతున్న ఆలేటి రాము ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి నెట్ బాల్ అండర్ 17 సంవత్సరాల పోటీలలో పాల్గొన్న రాము ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై నవంబర్ 23 నుండి 25 వరకు మహబూబాబాద్ జిల్లా కల్వచర్లలో జరిగే 68వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.. విద్యార్థి ఆలేటి రాము ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జగదీశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమ, ఉపాధ్యాయులు పాకాల ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందించారు..

## పిసిసి అధ్యక్షుడికి 'గల్ఫ్ గాయం ఇంకెన్నాళ్లు ఈ కన్నీళ్లు' పుస్తకం అందజేత

**డాక్టర్ షేక్ చాంద్ పాషాను అభినందించిన మహేష్ కుమార్ గౌడ్**

**కోరుట్ల , నవంబర్ 22 ప్రజాజ్యోతి**



గల్ఫ్ రిటర్న్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త, టీ.పి.సి.సి ప్రతినిధి, సమాజ సేవకులు, ఎన్.ఆర్.ఐ.సెల్. కన్వీనర్, డాక్టర్ షేక్ చాంద్ పాషా శుక్రవారం రోజున హైదరాబాద్ తరలి వెళ్లి, తెలంగాణ రాష్ట్ర పి.సి.సి. అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో కలిసి, తను రచించిన ఆటోబయోగ్రఫీ, గల్ఫ్ గాయం ఇంకెన్నాళ్లు ఈ కన్నీళ్లు అనే పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షులకు అందజేశారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే కార్మికులను, నకిలీ ఏజెంట్లు ఏ విధంగా మోసం చేస్తున్నారో, తన పుస్తకంలో వివరించానని, గల్ఫ్ లో జైల్లో మగ్గి అక్కడే మృతి చెందిన వందలాది మంది కార్మికుల మృతదేహాలను స్వగ్రామాలను తరలించానని, తన స్వీయ అనుభవం తో గల్ఫ్ గాయం, ఇంకెన్నాళ్లు ఈ కన్నీళ్లు అనే పుస్తకాన్ని రచించి, ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందని, పిసిసి అధ్యక్షులకు డాక్టర్ షేక్ చాంద్ పాషా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ చాంద్ పాషాను రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. డాక్టర్ చాంద్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్ఆర్ఐ బోర్డు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను, ఆదుకునేందుకు ఐదు లక్షలు మంజూరు చేయాలనే, ఆకాంక్ష, డిమాండ్లు నేటికీ నెరవేరిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టడంలో, సీఎం రేవంత్ రెడ్డితో పాటు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కృషి ఎంతో ఉందని డాక్టర్ షేక్ చాంద్ పాషా అన్నారు. గల్ఫ్ బాధితుల తరఫున గతంలో పోరాటం చేసి, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను, ఆదుకునేందుకు లక్ష పరిహారం అందేలా కృషి చేశానని పిసిసి అధ్యక్షులకు గుర్తు చేశారు. గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తన డిమాండ్ ను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో గల్ఫ్ వెళ్ళే కార్మికుల కుటుంబాలను, నకిలీ ఏజెంట్ల బారిన పడవద్దని, వందలాది అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలను చైతన్య పరచడం జరిగిందని పిసిసి రాష్ట్ర అధ్యక్షులకు డాక్టర్ షేక్ చాంద్ పాషా వివరించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారంతో పాటు, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను, ఆదుకునేందుకు ఐదు లక్షల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధిత కుటుంబాలకు అందజేస్తున్న ఐదు లక్షల రూపాయలను, ఉపాధి కోసం వలస వెళ్లిన అన్ని దేశాల్లోన్నీ కార్మిక కుటుంబాలకు అందజేయాలని డాక్టర్ షేక్ చాంద్ పాషా రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిని కోరారు.

## చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సందర్శన

(మొదటి పేజీ తరువాయి...)

తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం

**పి సుగుణాకర్ రావు, అధ్యక్షులు కార్తీక దీపోత్సవ సమితి, బిజెపి సీనియర్ నాయకులు**



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజాజ్యోతి )

ప్రపంచంలో మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దీని విశిష్టతను చాటి చెప్పుతూ భావితరాలకు అందజేయవలసిన బాధ్యత మనందరి బాధ్యత అని. శుక్రవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. అలాగే మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత మైనదని శివకేశవులు ఇరువురిని ఆరాధించే ఈ మాసం ప్రత్యేకత అని అన్నారు. కార్తీక మాసంలో దీపారాధన, దీపోత్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మన వాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని, అలాంటి వారసత్వాన్ని మన భావితరాల వారికి అందజేయాలని తెలిపారు. కరీంనగర్ నగరంలోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని. ఈ సంవత్సరం కూడా తేదీ 26-11-2024 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో గల టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, పుర ప్రముఖులు, ఆధ్యాత్మికచింతకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## నోములరాజయ్యపల్లిలో "శుక్రవారం సభ"



చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):

చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోములరాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో అందించు ఆరోగ్య లక్ష్మీ భోజనం ,ఐరన్ టాబ్లెట్లు ప్రతి గర్భిణీ తీసుకోవాలన్నారు. ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లలకు బరువు, ఆరోగ్య పరీక్షలు చేశారు. ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ను మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరగాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, కె.అరుణ, ఆశ కార్యకర్త కె. మంజుల, అంగన్వాడి టీచర్ కడారి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పై సాంస్కృతిక సారథి కళాజాత



చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):

జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రమేల సత్పతి ఆదేశాల మేరకు సమాచార,పౌర సంబంధాలశాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళా బృందం కళాజాత నిర్వహించింది.కొత్తపల్లి, నాగులమల్యాల,ఆసిఫ్ నగర్ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.రైతులకు రెండు లక్షలలోపు రుణ మాఫీ, నిరుపేదలకు రెండువందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా కేవలం ఐదువందల రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ,మొదటి సంవత్సర కాలంలో 50వేలకు పైగా ఉద్యోగాల కల్పన, స్వయం సహాయక బృందాల ఏర్పాటు, డ్వాక్రా మహిళలకు చేయూత పథకం ద్వారా లబ్ధి, రెసిడెన్షియల్ స్కూల్స్ మెరుగుపరచడం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు పతకాల పై సాంస్కృతిక సారధి కళాకారులు ఆట,పాటలతో ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కొత్తపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేణు మాధవ్ ,కొత్తపల్లి సీనియర్ నాయకులు పొన్నం సత్తన్న, సారధి కళాకారులు దుర్గం-మురళి, ఓల్లలవాణి, పొద్దుపొడుపు శంకర్, పుల్ల శ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరితిరుపతిగౌడ్, సోనీ, సంధ్య,అర్చన,రాధా,ఉదయ ఆయా గ్రామాల ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

## క్విజ్ లో రేవెల్లి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):

భారత జల్ శక్తి మంత్రిత్వ శాఖ, పారిశుద్ధ్య శాఖ ఆన్లైన్ వేదికగా దేశవ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో రేవెల్లె పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ ఫేస్ – 2 క్విజ్ పోటీలలో పాల్గొన్న సాహిత్య,వైష్ణవి,వైశాలి, చరణ్ తేజ్ లకు మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ డిజిటల్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ని అందించారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత స్థితి కొనసాగిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ ద్వారా పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ఫేస్ –2 కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రజానీకం, విద్యార్థుల్లో అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఆరు లక్షల గ్రామాల్లో సంపూర్ణ స్వచ్ఛతను సాధించి,ఓపెన్ డిఫెషన్ ఫ్రీ ప్లస్ గా గ్రామాలను మార్చడమే ధ్యేయంగా క్విజ్ పోటీలను నిర్వహించారన్నారు. విద్యార్థులను క్విజ్ లో పాల్గొనేలా గైడ్ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ను ఎంఈఓ, హెచ్ఎం ఆనందం ప్రత్యేకంగా అభినందించారు. సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన




చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):

చొప్పదండి మండలం వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "శుక్రవారం సభ" కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై వివరించారు. పోషకాహార ప్రాముఖ్యత, పోషకాహార లోపం ఉన్న పిల్లల గురించి, ఆరోగ్య మహిళా ప్రోగ్రాం గురించి తెలిపారు. మొబైల్ వాడకం, ప్రీస్కూల్ విద్య, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్, వృద్ధుల హెల్ప్ లైన్ గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ కస్తూరి, సూపర్వైజర్లు శశికుమారి, రమాదేవి, మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శైలజ, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు రమ లక్ష్మీ నరసమ్మ రామలక్ష్మి ,ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభ కరపత్రిక ఆవిష్కరణ



చొప్పదండి, నవంబర్ 22(ప్రజా జ్యోతి ):

చొప్పదండి మండల కేంద్రంలో శుక్రవారం మాలల సింహగర్జన సభ కరపత్రికలను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మాలల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి మోహన్, ఆయా గ్రామాల బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి

**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు**




సుల్తానాబాద్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ):

విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు పోటీతత్వం పెంపొందించుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఏం సంప్రీత్, ఎస్ నిఖిల్, ఏం వశీకర్,ఈరోజు మెదక్ జిల్లా మాసాయిపేట్ లో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని, వివిధ స్థాయి పోటీలలో పాల్గొని విజయాల వైపు అడుగులు వేయాలని తెలిపారు.ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకుని దానిలో నైపుణ్యాన్ని పొందాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పించి రాణించే ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ పాల్గొన్నారు.

## చలి తట్టుకోలేక వృద్ధుడి మృతి



**కొడిమ్యాల, నవంబర్ 22,(ప్రజాజ్యోతి):** తెలంగాణలో చలితీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది.ఈ చలితీవ్రత తట్టుకోలేక వృద్ధుడు కన్ను మూశాడు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాయబోసు(75)అనారోగ్యంతో బాధ పడుతుండగా చలితీవ్రత ఎక్కువ కావడంతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు చొప్పదండి విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రస్థాయి నెట్ బాల్, సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు చొప్పదండి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పిడి కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థులు బి అరవింద్, కే యశ్వంత్, బి వైష్ణవి, కె .అంజలి ఎంపికయ్యారు. అలాగే రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుండి మెదక్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జి రామ్ చరన్,జి. కుశాల్ సాయి ఎంపికైనారని పేర్కొన్నారు. వీరు కరీంనగర్ జిల్లాస్థాయి నెట్ బాల్ ,సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

## కొత్త ఓటర్ నమోదు సవరణలకు ప్రత్యేక క్యాంపు

### ఇల్లందకుంట తహశీల్దార్ రాణి



**ఇల్లందకుంట, నవంబర్22, ప్రజాజ్యోతి :** ఇల్లందకుంట మండలంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు, ఓటర్ జాబితాలో ఏమైనా చేర్పులు మార్పులకు,పేర్ల తొలగింపులు సవరణకై ప్రత్యేక క్యాంపును రెండు రోజులు ఏర్పాటు చేసినట్లు ఇల్లందకుంట తహశీల్దార్ రాణి తెలిపారు..ఈ సందర్భంగా తహశీల్దార్ రాణి మాట్లాడుతూ 1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు,ఓటర్ల జాబితాలో చేర్పులు,మార్పులు,తొలగింపులు,సవరణలకై ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8, క్లెయిమ్ లు దరఖాస్తు చేయుటకు నేడు రేపు 23,24నవంబర్2024 రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంబంధిత బి ఎల్ ఓ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు...

# న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలి

### ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజాజ్యోతి )** భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈనెల 30,డిసెంబర్ 1 న హన్మకొండ లో జరిగే మహాసభల వాల్ పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు లో ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు,సీనియర్ అడ్వకేట్ మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ రోజు రోజుకీ న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందనీ,తక్షణమే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల 5000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను 10 లక్షలకు పెంచాలని,హౌసింగ్ సొసైటీ కింద ప్రతి న్యాయవాదికి ఇంటిస్థలం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని వెంకటస్వామి డిమాండ్ చేశారు.ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ .ఏ .ఎల్. రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 30, డిసెంబర్ 1 న హనుమకొండ జిల్లాలో జరగనున్నాయని, మహాసభలలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని మహాసభల జయప్రదానికై కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని వెంకటస్వామి న్యాయవాదులను కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ,మురహరి రావు, బాలకృష్ణ రావు, లక్ష్మణ్ రావు, వేణుగోపాల్, న్యాయవాదులు వివేకానంద, శంకరయ్య, రేణుక, మహేందర్, ఆంజనేయులు, రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## ఖని లో మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ



**గోదావరిఖని, నవంబర్ 22, (ప్రజాజ్యోతి )** సింగరేణి లో మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఆర్జీ1 జియం కార్యాలయం లో జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి రామగుండం ఏరియా 1,2,3భూపాలపల్లి ఏరియాల మైన్ ఎన్విరాన్ మెంట్ ఆఫీసర్లు,ఏరియా ఎన్విరాన్ మెంట్ ఆఫీసర్స్,ఏరియాల మైన్ సర్వేయర్ లు హాజరయ్యారు.యస్ఓటు జియ గోపాల్ సింగ్ హాజరై ఈ శిక్షణను ప్రారంభించారు.మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ నిమిత్తం వచ్చిన అధికారులు సక్రమంగా అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని కోరారు.కొత్తగూడెం కార్పోరేట్ ఎన్విరాన్ మెంట్ డిపార్ట్ మెంట్ అడిషినల్ మేనేజర్ వి.తిరుపతి,కార్పోరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అడిషినల్ మేనేజర్ యం.రవీంద్రనాథ్ హాజరై పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ 1,2,3,భూపాలపల్లి ఏరియాల ఎన్విరాన్ మెంట్ ఆఫీసర్స్ ఏరియాల మైన్ సర్వేయర్ ఆర్జీ1 నుండి అంజనేయప్రసాద్,సర్వే అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

## కేవ వ్యవస్థాపక అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డికి కొవ్వొత్తులతో నివాళి




**కరీంనగర్, నవంబర్ 22, (ప్రజాజ్యోతి )** కేవ వ్యవస్థాపక అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి మృతి చెందడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరలని శుక్రవారం కరీంనగర్ లోని మోటార్ వైండింగ్ మెకానిక్ లు కరీంనగర్ కమాన్ సర్కిల్లో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు, కేవ అభివృద్ధికి కేవ వ్యవస్థాపక అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు,ఈ కార్యక్రమంలో కేవ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్, ఉపాధ్యక్షులు దొంతమల్ల రవి, గౌస్, గంగాధర్, వీరేశం, ప్రధాన కార్యదర్శి రత్నాకర్, గౌరవ అధ్యక్షులు చల్ల జగన్నాథరెడ్డి, గౌరవ ఉపాధ్యక్షులు కొండన్న, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రమశక్తి యూనియన్ అధ్యక్షులు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్



**సుల్తానాబాద్ నవంబర్ 22(ప్రజా జ్యోతి )** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ మార్కెట్ ఏరియాలో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు . భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆదేశాలతో పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పోల్సాని సంపత్ రావు పిలుపు మేరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకులు ఎస్ఎస్సి వనజా, మటూరి లత, భాగ్యలక్ష్మి , బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, చిట్టవేని సదయ్య, బూసారపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, మెండ శంకరయ్య , దేశెట్టి సాయి, సలిగంటి కొమురయ్య, శేకర్ మాస్టర్, పోచంపల్లి ఈశ్వర్ తో పాటు ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వర రావు, ఎలిగెడు మండల అధ్యక్షులు కొదాటి రమణ రావు, పట్టణ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మార్కెట్ యార్డ్ సందర్శన



**చొప్పదండి ,నవంబర్ 22 ( ప్రజాజ్యోతి ):** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డును సివిల్ సప్లై అధికారి ఉష, ఎస్ఐ అనూష శుక్రవారం సందర్శించారు. కొనుగోలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా గోదావరి హారతి

**గోదావరిఖని, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)**



కార్తీకమాసం పురస్కరించుకొని గురువారం రాత్రి అంతర్గాం మండలం గోలివాడలో గోదావరి నదికి మహా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ నదీ జలాలకు పునర్ వైభవం తీసుకురావలనే సంకల్పంతో హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అపారమైన జల సంపదను వ్యవసాయ అభివృద్ధి, ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలని, ప్రభుత్వాలు ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులను బాగుపరిచేలా ప్రణాళికలు రూపొందించాలని గోదావరి హారతుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 2012 లో ధర్మపురిలో ప్రారంభించామని, నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి భద్రాచలం వరకు హారతి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. నదీ జలాల వినియోగం కోసం గత ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మించినదని ఈ ప్రగతికి గోదావరి హారతి ఉత్సవ సమితి మహా హారతి ఉత్సవాలు దోహదం చేశాయని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సాయి రెడ్డి స్వామీజీ ఆశిష్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన సర్వదేవతలను పూజించిన ఫలితం వస్తుందని, కార్తీక, వైశాఖ మాఘమాసాలు విశిష్టమైనవని, యావత్ దేశంలో సర్వజనులకు ఈ పూజ ఫలం లభిస్తుందన్నారు. దీపారాధన దేశం ఆర్థిక స్థితికి కూడా దోహదపడుతున్నారు. కార్తిక మాసం శివకేశవులు ఇద్దరికీ ప్రీతిపాత్రమైన మాసమని, ఇద్దరినీ ప్రసన్నం చేసుకోవడం కోసం నది దీపారాధన ఉపకరిస్తుందన్నారు. బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాస దీపారాధనలో పాల్గొనడం, గోదావరి తీరా ప్రాంతాలలో జన్మించడం పునర్జన్మసుకృతమని, గౌతమ మహర్షి తపస్సు చేసిన ప్రాంతమని, శ్రీరామచంద్రుడు సీత పరివారంతో వనవాస సమయంలో గోదావరి తీరం వెంట భద్రాచలం వరకు వెళ్లారని మహాత్ములు, మహర్షులు నడయాడిన పుణ్య ప్రాంత మన్నారు. ఆలయ అర్చకులు నరసింహ చారి, రామాచారి గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి ఉత్సవసమితి సభ్యులు కంది లోకనాదం మాద ప్రభాకర్ రెడ్డి, తమ్మినవేని మల్లేష్, బిజెపి నాయకులు బాజాల స్వామి, బూడ గుంట సుభాష్ లతోపాటు హరీష్, పెద్దపల్లి గంగారం, కుంభాల రాజు, తుంగ పిండి కొండయ్య, దార వేణి పరమేష్, తమన వేణి సరూప, దార వేణి సునీత, రాజేశ్వరి, రాజమణి, సుజాత, రాధా, పుష్పలత, విజయలక్ష్మి, వనిత పాల్గొన్నారు.

## విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు కోసమై కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్..

**కరీంనగర్ రూరల్, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ నగరపాలక సంస్థ 1వడివిజన్ తీగలగుట్టపల్లి లో విద్యుత్ ఉప కేంద్రం (సబ్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. తీగల గుట్టపల్లిలో 13500 గృహ విద్యుత్ కనెక్షన్ లు ఉన్నాయని, ప్రస్తుతం ఇక్కడ ప్రాంతంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతిరోజు రెండు నుండి నాలుగు గంటల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులో తెలిపారు. ముఖ్యంగా లో ఓల్టేజి సమస్యతో ప్రజల విలువైన విద్యుత్ గృహోపకరణ వస్తువులు కాలిపోతున్నాయని, విద్యుత్ అంతరాయంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన నిర్మాణానికి భూమి విషయంలో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. తీగల గుట్టపల్లిలోని సర్వే నెంబర్ 120 లో 250 కె. ఎల్ వాటర్ ట్యాంక్ వద్ద ప్రభుత్వ భూమి ఉందని, ఆ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని, ఆ స్థలాన్ని నిర్మాణం కోసం గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖ కూడా విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సిద్ధంగా ఉన్నందున తీగల గుట్ట ప్రజల విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప మాల ధరించి దర్గా కు వెళ్లడం హేయమైన చర్య

**హుజురాబాద్, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):**



సినీ నటుడు హీరో రామ్ చరణ్ అయ్యప్ప మాల ధరించి దర్గాకు వెళ్లడం హేయమైన చర్య అని హిందుత్వవాది గంగిశెట్టి రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హిందుత్వాలను కించపరిచే విధంగా ప్రవర్తించిన రామ్ చరణ్ వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్బులకు అమ్ముడుపోయి ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం దారుణం అన్నారు. రామ్ చరణ్ అయ్యప్ప మాలతో కడపలో ఉన్న దర్గాను దర్శించి హిందూ ధర్మాన్ని అవమాన పరిచాడని ఆయన తెలిపారు. దీక్షా నియమం ప్రకారం మాల వేసుకున్న ఏ స్వామి అయినా సరే వారి సొంత కుటుంబ సభ్యులు చనిపోయిన దగ్గరికి గానీ, వారి సమాధుల దగ్గరికి మాల ధారణతో వెళ్లడం నిషేధం అని ఆయన అన్నారు. హిందూ సాంప్రదాయాలను కాలరాసి హిందూ ధర్మాన్ని కించ పరిచే విధంగా ప్రవర్తించిన రామ్ చరణ్ బేషరతుగా క్షమాపణ చెప్పి ముక్కు భూమికి రాయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రామ్ చరణ్ సినిమాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం



**కరీంనగర్ టౌన్, నవంబర్ 22, ప్రజాజ్యోతి,**

భగత్ నగర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్కస్ గ్రౌండ్, రామచంద్రాపూర్ కాలనీ, భగత్ నగర్ చౌరస్తాలో ఉచిత డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ భగత్ నగర్ అధ్యక్షులు సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఉచిత డయాబెటిక్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 200 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించగా నూతనంగా 20 మందికి షుగర్ నిర్ధారణ జరిగిందన్నారు. డయాబెటిక్ పేషేంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పాంప్లెంట్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలరత్నం, కోశాధికారి రామచంద్రం, అర్ సి సత్యనారాయణ రావు, డిస్టిక్ డయాబెటిక్ కోఆర్డినేటర్ చింతపువు రవీందర్, క్యాబినెట్ మెంబర్ వెన్నం రాజ్ రెడ్డి, క్లబ్ సభ్యులు పెరుమారావు, వెంకన్న, మల్లేశం, మిట్టపల్లి జయనంద్, చౌడమల్లస్వామి, రవికిరణ్, మామిడాల రమణ పాల్గొన్నారు.

## కరీంనగర్లో సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ ప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్లోని కోతిరాంపూర్ బైపాస్ రోడ్డులో నూతనంగా సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ ను ప్రారంభించారు. సియేట్ కంపెనీతో అసోసియేట్ అయిన స్కైవే పేరుతో ఓ ఫ్రాంచైస్ ని ప్రతినిధులతో కలిసి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సియేట్ కంపెనీ జోనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, జోనల్ సర్వీస్ మేనేజర్ సుజిత్ కుమార్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సియేట్ కంపెనీ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తోందన్నారు. సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ను కరీంనగర్లో నూతనంగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్రాంచైస్ ప్రతినిధి సిహెచ్. శ్రీధర్రావు మాట్లాడుతూ సియేట్ ట్రక్ సర్వీస్ హబ్లో భాగంగా కార్ సెగ్మెంట్లో ఏ బ్రాండ్ కారుకైనా పంచర్ నుంచి అన్ని రకాల సర్వీసులు అందించడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన సిబ్బందిచే సర్వీసు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ తెలంగాణ అమోల్ వరగంటివార్, రీజనల్ సర్వీస్ మేనేజర్ తెలంగాణ శ్రీధర్ కొండ, సేల్స్ అసోసియేట్ చెన్నకేశవ కనిగిరి, ఫ్రాంచైసీ ప్రతినిధులు సిహెచ్. శ్రీధర్రావు, వి.నర్సింగరావు, బి.రాంమోహన్, జి.కళ్యాణ్ రెడ్డి, ఎ.అరవింద్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శి రమేష్ హత్యాకాండ అమానుషం

### పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడి మనోహర్ రెడ్డి

**జమ్మికుంట, నవంబర్ 22, (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లాలో మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ ఘటనపై తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడి మనోహర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి చిరు ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ ను హత్య చేయడం అమానుషమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని అతని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. అలాగే చత్తీస్గఢ్ సరిహద్దుల్లో అటవీ ప్రాంతాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టి పి ఎస్ ఎఫ్ జాయింట్ సెక్రటరీ గుడి మనోహర్ రెడ్డి కోరారు.

## రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత...

**జమ్మికుంట, నవంబర్ 22, (ప్రజాజ్యోతి):**




ఉప్పల్ నుండి హసన్ పర్తి రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నెం: 09 ఇలో అత్యవసర మరమ్మతుల కారణంగా కమలాపూర్ నుండి బావుపేట్ గ్రామాలను కలిపే రోడ్డులోని గేటు తేదీ 23-11-2024 నుండి 26-11-2024 వరకు నాలుగు రోజులు మూసి వేయబడుతుందని సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్, కాజీపేట ఒక ప్రకటనలో తెలిపారు.

## మొబైల్ ఫోన్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినీలు.




**జమ్మికుంట, నవంబర్22, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోతుకులగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సెల్ ఫోన్ వల్ల వచ్చే లాబాలు,నష్టాలు గురించి మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవసాయ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినీలు అవగాహన కల్పించారు. పిల్లలు ఎక్కువ సెల్ ఫోన్లకు బానిస అవడం వల్ల బయట ప్రపంచంతో సంబంధం లేకుండ ఉంటున్నారని అనేక రోగాల బారిన పడ్తునారని,ముఖ్యంగా పిల్లలకు కంటి సమస్యలు చిన్నతనంలోనే వస్తున్నాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినీలు ప్రతిభ, జ్యోష్ణవి, కీర్తి, కీర్తన, ఎస్.కీర్తి, రక్షిత, షీబా తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ , ప్రశాంతి పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా 'రుద్ర శ్రీనివాస్'

**కోరుట్ల, నవంబర్22, ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్పిఎస్) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర అద్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రుద్ర శ్రీనివాస్ మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలిల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

### – పట్టించుకోని అధికారులు



**కోరుట్ల, నవంబర్ 22ప్రజాజ్యోతి**

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి మిషన్ భగీరథ పైకప్పులు వేసింది.కానీ తాగు నీటి వృథాను అరికట్టడంలో అధికారలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.వారి నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నాయి. శుక్రవారం రోజున కోరుట్ల యకిన్ పూర్ మద్యలో మిషన్ భగీరథ పథకంలో బాగంగా వేసిన తాగునీటి పైపు లైన్ లీకై దానిలో నుంచి నీరు వృధాగా పోతున్నాయి.కానీ దీని గురించి ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రజలు ఆరోపిస్తున్నారు.

# హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంది తిరుపతిరెడ్డి నియామకం

### చిగురుమామిడి మండలం నుండి ముగ్గురికి డైరెక్టర్లుగా అవకాశం..

### పేద రైతు బిడ్డకు చైర్మన్ గా అవకాశం రావడం పట్ల పెద్ద ఎత్తున అభినందనలు..

**చిగురుమామిడి, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,సుందరగిరి గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వైస్ చైర్మన్ గా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,తోటపల్లి గ్రామానికి చెందిన బంక చందు ను నియమించారు.చిగురుమామిడి మండలం నుండి ఓరుగంటి భారతిదేవి(సుందరగిరి), మహమ్మద్ కుతుబుద్దీన్(ముదిమాణిక్యం), బొడిగే పరశురాములు(ఇందుర్తి)లకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. 30సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న కంది తిరుపతి రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండలం నుండి అత్యధిక మెజారిటీని ఇవ్వడంలో కంది తిరుపతి రెడ్డి కృషి మరువలేనిదని చెప్పవచ్చు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రతిసారి హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వారికే ఆనవాయితీగా ఇచ్చేవారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు నమ్మిన బంటుగా ఉంటు,మంత్రి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన చిగురుమామిడి మండలానికి చెందిన కంది తిరుపతి రెడ్డికి ఇవ్వడం పట్ల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభినందనలు వెలువెత్తుతున్నాయి.కంది తిరుపతిరెడ్డి నెహ్రూ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గ్రామస్థాయిలో పనిచేసి,కాంగ్రెస్ పార్టీ ప్రచార దళ్ కన్వీనర్ గా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా సైతం పని చేశారు.సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసి భక్తుల మన్నలను పొందారు.గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా గ్రామఅభివృద్ధికి పాటుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో ప్రతిపక్షంలోనూ 6సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు చిగురుమామిడి మండలంలో పార్టీ శ్రేణులకు తిరుపతి రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటూ కష్టనష్టాల్లో తోడుగా నిలిచారు.పార్టీ నియమాలకు కట్టుబడి ఉండి,క్రమశిక్షణ కలిగిన సీనియర్ కార్యకర్తగా కంది తిరుపతిరెడ్డి వ్యవహరించారు. కంది తిరుపతిరెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. చిగురుమామిడి మండలానికి చెందిన ఒక పేద రైతు బిడ్డకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావడం పట్ల కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, రైతుల అభివృద్ధికి రైతుల పక్షాన నిలబడతానని తిరుపతిరెడ్డి తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు.

## సత్వరమే స్పందించిన మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్ బాబు



**కోరుట్ల, నవంబర్ 22ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణనికి చెందిన వీరమల్ల ప్రసాద్ మనుమడు మెదక్ జిల్లా వాసి 18 నెలల బాబు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలరపు లింబద్రి తనయుడు, మెట్ పల్లి పట్టణ సంఘం అధ్యక్షులు రామ్ బాబు వెంటనే స్పందించి వారి కవల పిల్లలు ఆర్యన్ క్రిష్ణ, అరుణ్య జన్మదిన సందర్భంగా 20 వేల రూపాయల నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్నేహాలయ ఫ్రెండ్ అధ్యక్షుడు కోట కిరణ్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బుడికే శ్రీకాంత్, ఎల్నిరవి కుమార్, భూసం సతీష్, చిట్టిమెల్లి శ్రీనివాస్, కేదార్నాథ్ లు పాల్గోన్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**కోరుట్ల, నవంబర్22, ప్రజాజ్యోతి**

ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా డిసెంబర్ 1 తేదిన మాల మహానాడు ఆధ్వర్యంలో మాలలు సింహ గర్జన ను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ రూపొందించిన పోస్టర్ ను కోరుట్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు కోరుట్ల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే సింహ గర్జన కు మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ జిల్లా నాయకులు కాయితి శంకర్,మెట్టు దాస్, మాలమహానాడు జిల్లా నాయకులు ఉయ్యాల శోభన్,బత్తుల నరేష్,సిరికొండ రాములు,వేల్పుల ప్రమోద్,కొంద్ర గంగాధర్,దామెర రాజయ్య , పాసుల సాయికుమార్,కొండ రుషికేశ్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన రైతులు

**కోరుట్ల, నవంబర్ 22ప్రజాజ్యోతి**



అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా సన్నవడ్లకి క్వింటల్ కి 500రూపాయల బోనస్ రైతుల ఖాతాలోకి జమ చేసిన సందర్భంగా శుక్రవారం కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణా రావు చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ బోనస్ ఇచ్చిందని, ఈ పథకంతో ఎకరా సన్నవడ్లకి రైతులకి 15వేల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందని హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ గడ్డం హన్మక్క, మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ముక్కెర రాజేష్, గోపిడి నారాయణ, కుర్మ తిరుపతి, తొట్ల మహేష్, సందరగిరి మధు, బింగిసరం శివ, రైతులు పన్నాల లింగారెడ్డి, ఇప్ప స్వామి, కాలగిరి గంగ రెడ్డి, పెద్దిరెడ్డి రాజారెడ్డి, నడిపన్న తదితరులు పాల్గొన్నారు.